క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వీరే...

కంకిపాడు: వైఎస్సార్ సీపీ గుడివాడ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. గుడివాడ మండల అధ్యక్షుడిగా జాన్ మట్టా విక్టర్, నందివాడ మండల అధ్యక్షుడిగా పెయ్యాల అదాం, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడిగా సాయన రవి, గుడివాడ క్లస్టర్-1, క్లస్టర్-2, క్లస్టర్-3 అధ్యక్షుడిగా గొర్ల శ్రీనివాసరావును నియమించారు.

నేడు విస్తృత సమావేశం

పామర్రు: గ్రామంలో గుడివాడరోడ్డులో ఉన్న శ్రీనివాసా రెసిడెన్సీలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఆదివారం విస్తృత స్థాయి మావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శనివారం తెలిపారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

పనులు వేగవంతం చేయాలి

పెదపారుపూడి: నాడు-నేడు పథకంలో చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సమగ్ర శిక్షణ అడిషినల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఫణి ధూర్జటి అన్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఫేజ్-2 నాడు-నేడు భవనాల నిర్మాణ పనులపై హెచ్ఎంలతో శనివారం సమావేశం నిర్వహించారు. భవన నిర్మాణ పనులు గురించి హెచ్ఎంలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో బి.శ్రీనివాస్, హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

పమిడిముక్కల: పౌరహక్కులకు భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహసీల్దార్ డెక్కా రాజ్యలక్ష్మి అన్నారు. మేడూరు గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. ఎదుటవారిని గౌరవించాలని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ఎంపీడీఓ విఠల్‌పాల్, సర్పంచ్ స్వర్ణలత, ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, స్వామి పాల్గొన్నారు.

పంచాయతీ సమావేశం నిర్వహించాలని వినతి

కలిదిండి: కోరుకొల్లు పంచాయతీలో ప్రత్యేక అధికారితో సమావేశం నిర్వహించాలని కోరుతూ ఉప సర్పంచ్ చెన్నంశెట్టి నాగరాజు ఇన్‌చార్జి ఎంపీడీవో వై.రాజారావుకు వినతిపత్రం అందించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని తెలిపారు. ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారన్నారు. గ్రామ సర్పంచ్ పాలనా వ్యవహారాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రత్యేక సమావేశంలో 14 అంశాలను పొందుపర్చామన్నారు. సమావేశం నిర్వహించాలని కోరారు.

వృత్తిలో నైపుణ్యం సాధించాలి

కైకలూరు: యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసు అన్నారు. స్థానిక బార్ కార్యాలయంలో యువ న్యాయవాదులకు శిక్షణ కార్యక్రమాన్ని అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. న్యాయమూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రారంభంలో ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. బార్ అధ్యక్షుడు సత్యనారాయణ, న్యాయవాదులు పవన్‌కాంత్, ప్రసన్నకుమార్ సివిల్, క్రిమినల్ సెక్షన్లపై అవగాహన కల్పించారు. బార్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి.లక్ష్మణరావు, న్యాయవాదులు వెంకటప్పయ్య, దేవరపల్లి శివప్రసాద్, శ్రావణి, శంకర శాస్త్రీ, అలేఖ్య, సుజాత, శ్యామ్, జయప్రకాష్ పాల్గొన్నారు.

బధిరుల వారోత్సవాలు

ఎలకుర్రు(పామర్రు): గ్రామంలోని కాశీనాధుని దుర్గాంబ బుచ్చయ్య ట్రస్టు మేధో దివ్యాంగుల డే కేర్ సెంటర్‌లో ప్రపంచ బధిరుల వారోత్సవాలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా నిడుమోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి.దుర్గా ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సేవా సంస్థలు పని చేయటం చాలా అరుదు అన్నారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ట్రస్టు నిర్వాహకులు నాగేశ్వరరావు, వసుంధర పాల్గొన్నారు.

మోహన్ కుటుంబానికి పరామర్శ

కై కలూరు: వైఎస్సార్ సీపీ నాయకుడు, పల్లెవాడ మాజీ సర్పంచ్ దుట్టా మోహన్ శుక్రవారం గుండెపోటుతో మరణించగా శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మోహన్ భార్య దుట్టా మణిని, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డీఎన్నార్ పరామర్శించి ఓదార్చారు. మోహన్ అంతిమ యాత్రలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

200 మందికి ఆరోగ్య పరీక్షలు

తోట్లవల్లూరు: రోటరీ వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు రోటరీక్లబ్ అధ్యక్షుడు సీహెచ్‌టీ వెంకటేశ్వరరావు సూచించారు. భద్రిరాజుపాలెంలో రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యాన శనివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. డాకర్లు రవి కుమార్, అనిత 200 మంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. రోటరీ కార్యదర్శి నాగ సుబ్రహ్మణ్యం, మేనేజర్ కోటిరెడ్డి, తిమ్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కేసీపీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వైద్యం మరింత చేరువ

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

వెంట్రప్రగడ(పెదపారుపూడి): పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ శివాపురం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు. కంటికి సంబంధించిన పరీక్షలను ఎమ్మెల్యే చేయించుకున్నారు. అధికారులు బాధ్యతతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల్లోంచి పుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అద్భుతమైనదన్నారు. క్యాంపులో ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి సుమారు 118 రకాల మందులను అందిస్తామని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ద్వారా ఎంతో మంది నిరుపేదలకు మెరుగైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, తహసీల్దార్ వి. నాగభూషణం, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, ఈవోపీఆర్డీ వంగా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచులు అప్పికట్ల ఆశాజ్యోతి, పుణుకొల్లు శివరామప్రసాద్, పాతూరి రమేష్, పార్టీ గ్రామ కన్వీనర్ మండవ జానకిరామయ్య (మున్నా), వైఎస్సార్ సీపీ నాయకులు కుమ్మరి రాజేష్, మూల్పూరి చంద్రశేఖర్, చిగురుపాటి శ్రీధర్, నమా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. స్థానిక కాకర్ల వీధిలోని గాంధీ మున్సిపల్ హైస్కూల్లో శనివారం పట్టణంలోని 12 నుంచి 18 వరకు 7 వార్డుల ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం బాగుంటుందనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆలోచన చేశారన్నారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి వలంటీరు వెళ్లి ఆరోగ్య పరమైన సమస్యలు ఉన్నదీ లేనిదీ తెలుసుకుంటున్నారని చెప్పారు. సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీఓ పి.పద్మావతి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి ఇంత పెద్ద ఎత్తున స్పందన రావడం మంచి పరిణామం అన్నారు. మొత్తం 672 మంది రోగులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వీరిలో కంటి పరీక్షలు 136, సహజ వ్యాధులు 250, గుండెకు సంబంధించి 128, మధుమేహం రోగులు 140, ఇతరులు 18 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏడుగురు వైద్యులు, ఇద్దరు వైద్య నిపుణులు, 70 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు మాదాసు వెంకట లక్ష్మి, అల్లం సూర్యప్రభ, జ్యోతుల సత్యవేణి, ఎ కృష్ణమోహన్, అల్లం రామ్మోహన్ పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ పి. పద్మావతి


చాగంటిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

జగనన్న సురక్ష వైద్య శిబిరం పరిశీలన

జగనన్న ఆరోగ్య సురక్ష...ప్రజలకు రక్షని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని మేడూరు జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ శనివారం పరిశీలించారు. జనరల్, గైనకాలజీ, ఈఎన్‌టీ, కంటి వైద్య వార్డులకు వెళ్లి పరిశీలించి, రోగులను, వైద్యులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. జెడ్పీటీసీ జొన్నల రామ్మోహనరెడ్డి, సర్పంచ్ గొర్కెపూడి స్వర్ణలత, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ విఠల్‌పాల్, ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, వైద్యులు సైరా కటూన్, పీఏసీఎస్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, అరిగే రమేష్, పార్టీ నాయకులు గొర్కెపూడి బుజ్జి, మారపాక మహేష్, పోలిమెట్ల వంశీకృష్ణ, కొడాలి రాంబాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ కందుల దుర్గాకుమారి తెలిపారు. మండలంలోని 4 గ్రామాలకు చెందిన ప్రజలకు శనివారం దండిగానపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ప్రారంభించారు. ఇంటి వద్దకే వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ సేవలు పొందాలని కోరారు. మొత్తం 496 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందుల పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో కంటి పరీక్షలు నిర్వహించిన 30 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశామన్నారు. ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.జీవన్‌కుమార్, డాక్టర్ ఎం.సంఘమిత్ర, డాక్టర్ శివనాగిరెడ్డి, డాక్టర్ పావనిశ్రీ, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంజీవ్, నాలుగు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: గ్రామ స్థాయిలోనే పేదలకు వైద్య సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ తెలిపారు. మండలంలోని రామనపూడి సచివాలయం పరిధిలోని ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆర్డీవో పి.పద్మావతి, ఎంపీపీ గద్దే పుష్పరాణి, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులతో కలసి దుక్కిపాటి శనివారం ప్రారంభించారు. ఆర్డీవో పి.పద్మావతి, ఎంపీపీ గద్దే పుష్పరాణి మాట్లాడారు. మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ రామనపూడి సచివాలయం పరిధిలో 500 మందికి కంటి, బీపీ, షుగర్, మలేరియా, డెంగీ, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేశామన్నారు. తొలుత గుడివాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు తరఫున ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ముడా వైస్ చైర్మన్, మండల ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, ఎంపీడీవో వెంకటరమణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైస్ ఎంపీపీ గుంజా వంశీధర్, గ్రామ సర్పంచ్ మీగడ మురళీధర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి దయామణి, వైద్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొమరవోలు(పామర్రు): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇరుగు పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, గ్రామ సర్పంచ్ దిరిశం రత్నకుమారి, ఎంపీటీసీలు టి.శ్రీనివాసరావు, పి. రత్నకుమారి, నాగ మల్లేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీడీవో వై.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని మేడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో రోగులు తరలివచ్చారు. జనరల్, గైనిక్, ఈఎన్‌టీ, కంటి వైద్య వార్డులకు రోగులు బారులు తీరారు. వైద్యులు బాలాజీ, సైరా కటూన్, మమత 541 మంది రోగులకు పరీక్షలు జరిపారు. ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీడీఓ విఠల్‌పాల్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ స్వర్ణలత పర్యవేక్షించారు.

ప్రజారోగ్యమే సీఎం జగన్ లక్ష్యం ..

తోట్లవల్లూరు: ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని చాగంటిపాడు ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. శిబిరంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. రోగులకు మందులు, వృద్ధులకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలో వైద్యబృందం, ఆరోగ్య సిబ్బంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజ్యామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మర్రెడ్డి లక్ష్మి, ఆర్‌డీసీ డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డి, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, తహసీల్దార్ కుసుమకుమారి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, ఉప సర్పంచ్ మర్రెడ్డి శేషిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


వెంట్రప్రగడలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు రక్ష

- ఎమ్మెల్యే డీఎన్నార్

కై కలూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఆరోగ్య భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కైకలూరు మండలం పెంచికలమర్రు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ శిబిరంలో ఏలూరు ఆశ్రం ఆస్పత్రి ప్రత్యేక వైద్యులు సేవలందించారు. శిబిరంలో 310 మంది రోగులకు కంటి, బీపీ, షుగర్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, టీబీ, జనరల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ప్రత్యేకాధికారిగా జిల్లా డీఎల్‌పీవో చంద్రశేఖర్ హాజరయ్యారు. ఎంపీపీ అడవి కృష్ణ, జట్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ జయమంగళ కాసులు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఏఎంసీ డైరెక్టర్ ముంగర కొండలరావు, ఉపసర్పంచ్ జయమంగళ యువరాజు, ముంగర నరసింహారావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, తహసీల్దార్ మురళీకృష్ణ, సీడీపీవో ఆనంద్, వైద్యులు శంకర్, లిల్లి, అచ్చుత రామస్వామి, అన్నపూర్ణ, కిరణ్, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

మండవల్లి మండలంలోని అయ్యవారిరుద్రవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) ప్రారంభించారు. వైద్యాధికారులు డాక్టర్ ఎం అనీల, జి సుమ, జి మేఘన, కె శేషారావు(కంటి వెలుగు), డాక్టర్ లిఖిత (జనరల్ మెడిసిన్), సీహెచ్ఓ సీహెచ్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సీకె వెంకటరమణ, తహసిల్దార్ కే రాజ్‌కుమార్, ఈఓపీఆర్డీ బి ఆనందబాబు, సర్పంచులు బోనం శేషగిరి, బుర్ల భోగేశ్వరరావు, ఎంపీటీసీ చిన్ని శ్రీకృష్ణయాదవ్, మెండా సురేష్, కార్యదర్శి టి శ్రీనివాసరావు, ఏఎన్ఎం జి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, సర్పంచ్ మారుతీప్రసన్న, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని రమేష్, వైద్యులు డీహెచ్ఎన్ ప్రసాద్, జహ్నవి, సాయి చరణ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ముదినేపల్లి మండలం చిగురుకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 427 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు శాంతిశ్రీ,, తరుణి, రాజ్యలక్ష్మీ, సుస్మిత వైద్య సేవలు అందించారు. గ్రామస్తులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


కైకలూరు మండలం పెంచికలమర్రులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

మట్టి గణపతికి వైభవంగా పూజలు

పామర్రు: విజయవాడ రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో 31వ వార్షిక గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని 31 అడుగుల మట్టి వినాయక ప్రతిమను తయారు చేసి 21 రోజుల పాటు విశేషంగా పూజలు చేస్తున్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో చలమచర్ల మురళీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో గణపతి హోమాలు వైభవంగా నిర్వహించారు. తొలుత గోపూజ, నిత్యపూజ, గణపతి పంచాయతన , నవగ్రహ శాంతి హోమాలను నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆయన అనుగ్రహ భాషణం చేశారు. భక్తుల సౌజన్యంతో వచ్చిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం చేశారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో మహా అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని అందరూ భక్తులు తప్పని సరిగా పాల్గొని స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో అర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీనివావవు, కోశాధికారి అప్పల రామారావు, సభ్యులు మండా కమలాకరనాథ్, శ్రీనివాసరావు, వంశీ, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుని నిమజ్జనం

పమిడిముక్కల: మండలంలో గణపతి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వీరంకిలాకు ఎన్‌టీఆర్ కాలనీలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి 13 రోజులుగా వైభవంగా పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులకు భారీ అన్న సంతర్పణ చేశారు. శనివారం ఊరేగింపు చేసి వైభవంగా నిమజ్జనం చేశారు.


ఊరేగింపుగా స్వామిని తీసుకొస్తున్న దృశ్యం

నేడు స్వామి వారి నిమజ్జనం

గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన గణపతి నవరాత్రి మహోత్సవాలు ముగింపును పురస్కరించుకుని స్వామి వారి నిమజ్జన కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ వీడీడీ ప్రసాద్ శనివారం తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన అనంతరం 3 గంటల నుండి స్వామి వారి నిమజ్జన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

భారీ అన్న సమారాధన

గుడివాడ టౌన్: రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి మహోత్సవాలు ముగింపును పురస్కరించుకుని శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏడాది పాటు తమ పంటను విక్రయించుకుంటున్న నేపథ్యంలో ఆ విఘ్నేశ్వరుడు వీరికి తోడుగా ఉండాలని కోరుకుంటూ రైతు బజారులో ఏటా విజయవంతంగా నవరాత్రి మహోత్సవాలు జరిపారన్నారు. రైతుబజార్ ఈఓ ఓ శ్రీకాంత్, కమిటీ సభ్యులు వై మురళి, ఎం నరసింహరావు, శొంఠి రామయ్య, కేవీఎస్ఆర్ శ్రీను, నాగరాజు, శివ, నాగయ్య, తులసీరామ్, కె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి సర్వే

మండవల్లి: మండలంలోని పెదయెడ్లగాడి-పెనుమాకలంక రోడ్డు నిర్మాణానికి శనివారం జరిగిన సర్వే కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి డీఎఫ్ఓతో కలిసి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, ఆర్అండ్‌బీ డీఈ, సర్పంచ్ ముంగర నాగరాజు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్‌హెచ్ విస్తరణ పనులు

మండవల్లి: నేషనల్ హైవే విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి కావడానికి సుమారు రెండేళ్లు పడుతుందని సూపర్‌వైజర్ యేసుబాబు తెలిపారు. విజయవాడ- భీమవరం ఆర్అండ్‌బీ రహదారిపై పనులు నిర్వహిస్తున్నారు. ఈ పనులు పూర్తి స్థాయిలో జరిగి నేషనల్ హైవే పూర్తి అయితే ఏవిధమైన ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉంటుందని భావిస్తున్నారు.

రియల్ ఎస్టేట్ వెంచర్ పరిశీలన

కైకలూరు: నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వెంచర్‌ను ఏర్పాటు చేశారనే ఫిర్యాదుపై ఏలూరు ఆర్డీవో ఖాజావలి ఆటపాక వెంచర్‌ను శనివారం పరిశీలించారు. గ్రామంలోని సర్వే నంబరు 30లో 6 ఎకరాల 13 సెంట్లకు పంచాయతీ వెంచర్‌కు అనుమతి ఇచ్చింది. అభయారణ్య నిషేధిత జాబితాలో భూమి ఉందని పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఆర్‌టీఐ ప్రొటక్షన్ కౌన్సిల్ స్టేట్ సెక్రటరీ కె.రవికుమార్ సమాచారం చట్టంతో పాటు, రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖలకు ఆగస్టు నెలలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో వెంచర్‌ను పరిశీలించి సర్వే చేయించారు. కార్యక్రమంలో తహసీల్దారు మురళీకృష్ణ, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో కృష్ణప్రసాద్, సర్వేయర్ కిరణ్ పాల్గొన్నారు.

120 మందికి ఉచిత కంటి పరీక్షలు

గుడివాడ టౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను సమాజం ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. రాజేంద్రనగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944లో అంబేడ్కర్ ఈ స్థలంలో ఒక శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం, ఇదే స్థలాన్ని సమాజ సేవ కోసం ప్రస్తుత నిర్వాహకులు వినియోగించడం అభినందనీయం అన్నారు. సాధ్యమైనంత త్వరలో ఈ భవనాన్ని ఏపీ స్టడీ సర్కిల్‌గా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. మొత్తం 120 మందికి ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్ సీఐలు శ్రీనివాసరావు, తులసీధర్, వైఎస్సార్ సీపీ నాయకులు విక్టర్‌పాల్, ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు కంచెర్ల సుధాకర్, గంధం సైమన్‌బాబు, అత్తాటి సాల్మన్, వేల్పుల నాగబాబు, కోటి, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మొవ్వ: సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కళాశాల యాజమాన్యం, గుడివాడ ఈవీఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. వైద్య నిపుణులు బి.శిరీష, సుమన్ కుమార్, జయశ్రీలు పలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ఎం డాక్టర్ ఎస్.మాధవి, మండల నాయకులు గుత్తికొండ నాయకులు రాజాబాబు, పి.కృష్ణబాబు, కె.నరసరాజు, కె.రమేష్, కళాశాల అధ్యాపకులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

గుడివాడ టౌన్: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాల్సిన అవసరత ఎంతైనా ఉందని 11వ అదనపు జిల్లా జడ్జి జి. సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక పోస్టాఫీస్ రోడ్డులోని కోర్టు ప్రాంగణంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు ప్రాంగణంలో విశాలమైన స్థలం ఉన్న నేపథ్యంలో ఇక్కడ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని యోచిస్తున్నామన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణాల్లో పెద్ద సంఖ్యలో వృక్షజాతి మొక్కలు పెంచి వాటిని పరిరక్షించాలని సూచించారు. త్వరలోనే ప్రాంగణం అంతా మొక్కలు నాటుతామన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎ.పూర్ణిమ, జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, మేజిస్ట్రేట్ జడ్జి కె.నాగలక్ష్మి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఏడీజే సుబ్రహ్మణ్యం

అర్హత ఉంటే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు


గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

వెంట్రప్రగడ(పెదపారుపూడి): అర్హత ఉంటే తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తాయని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. వెంట్రప్రగడ గ్రామంలో శనివారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించి బుక్‌లెట్‌ను అందించారు. అంతర్గత రోడ్లు, చిన్న చిన్న సమస్యలను మహిళలు ఎమ్మెల్యేకు తెలియజేశారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిచి త్వరతగతిన సమస్యలను పరిష్కరించాలని అదేశాలు ఇచ్చారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా అందరికీ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. గత ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మోసం చేస్తే ఈ ప్రభుత్వం చెప్పిన మాటలను నిలబెట్టుకుందని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా వలంటీర్లే ఇంటికే వచ్చి పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. మరోసారి అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీలు చదలవాడ పద్మజ, జాజుల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ పార్టీ జిల్లాకార్యదర్శి మూల్పూరి హరీష, గ్రామ సర్పంచ్ అప్పికట్ల అశాజ్యోతి, గ్రామ పార్టీ కన్వీనర్ మండవ జానకరామయ్య (మున్నా) తహసీల్దార్ వి. నాగభూషణం, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు కుమ్మరి రాజేష్, మూల్పూరి చంద్రశేఖర్, నమా వెంకటేశ్వరరావు, అజీజ్, సాంబశివరావు, చిగురుపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

అలరించిన నాటక ప్రదర్శన

గుడివాడ టౌన్: పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీఓస్ హోమ్‌లో శనివారం రాత్రి ప్రదర్శించిన శ్రీకృష్ణ తులాభారం నాటకం ప్రేక్షకులను అలరించింది. కళాకారులకు పుట్టినిల్లు అయిన గుడివాడ పట్టణంలో నాటక రంగ సంక్షేమం కోసం ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు నెరుసు చింతయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటి గంధం రాజేశ్వరిని సత్కరించారు. నాటక రంగంలో చంద్రమతి, సక్కుబాయి, సత్యభామ వంటి ప్రముఖ పాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా నటించిన రాజేశ్వరిని సత్కరించడం కళాకారులను ప్రోత్సహించడం వంటిదని తెలిపారు. అనంతరం స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి) తదితరులను సత్కరించారు. శ్రీకృష్ణునిగా ఏవీ కోటేశ్వరరావు, సత్యభామగా రత్నశ్రీ, నారదునిగా నీలిపూడి రంగారావు, తదితరులు నటించారు. సంఘం అధ్యక్షుడు కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు.


శ్రీకృష్ణ తులాభారంలో సన్నివేశం

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

గుడివాడ డివిజన్

99516 02865 (గుడివాడ)

99516 02985 (కైకలూరు)

90105 77706 (పామర్రు)

Office mail : sakshiads@gmail.com